సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 28 ఫిబ్రవరి 2024 పేజీలు 12






ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్

# ఇంతకీ కటాఫ్ ఎంత?

GENERAL ENGLISH ★ DSC మనో విజ్ఞానశాస్త్రం



భారతదేశ చరిత్ర



తెలంగాణా జాగ్రఫీ



ఎకానమి

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ ఇంతకీ కటాఫ్ ఎంత?

**మొత్తానికి ఎ.పి.పి.ఎస్.సి. తాను అనుకున్నట్లుగానే గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షని పూర్తి చేసింది. రమారమి ఐదులక్షల వరకు ఉద్యోగార్ధులు 1000 ఉద్యోగాల కొరకు పోటీపడినారు. ఇపుడు కటాఫ్ ఎంత ఉండవచ్చు...? అనేది ఉద్యోగార్ధుల్లో హల్‌చల్ చేస్తున్న విషయం. సామాజిక మాధ్యమాలలో రకరకాల అంకెలు రంకెలు తీస్తున్నాయి. 45-50 మధ్య కటాఫ్ ఉంటుందని కొందరు, లేదూ.. 60 అని ఇంకొందరు... ఇలా అంకెలను విశ్లేషణ చేస్తున్నారు. కనుక అసలు ముందుగా మనం పేపర్ స్టాండర్డ్ గురించి తెలుసుకుందాం.**

**పేపర్ ఇన్ఫర్మేటివ్‌గా ఉంది....**

- ఈసారి గ్రూప్-2 ప్రిలిమ్స్ పేపర్ ఎక్కువగా ఇన్ఫర్మేటివ్‌గా ఉంది. కార్యాచరణ సంబంధ ప్రశ్నలు పెద్దగా లేవు. ఎక్కువగా జతపరచుము అని అడిగారు. ఏ రెండు సబ్జక్టులయితే కఠినంగా ఉంటాయి అనుకున్నారో, ఉదాహరణకు హిస్టరీ, జాగ్రఫీలు, అవి కొంత ఊరట నిచ్చాయి. కాకపోతే అభ్యర్ధులు సొసైటీ, కరంట్ అఫైర్స్ విభాగాల నుండి కొంత ఇబ్బంది పడ్డారు. అర్ధమాటిక్ నుండి అయితే అతి కష్టాన్ని ఎదుర్కొన్నారు. కనుక నెగిటివ్ మార్కుని దాటుకొని ఎవరయితే మెయిన్స్ కొరకు క్వాలిఫై అవుతారో వారిని బతికించింది మాత్రం హిస్టరి మరియు జాగ్రఫీనే అని ఖచ్చితంగా చెప్పాలి.

**ఇండియన్ హిస్టరి -**

- గతంలోని వివిధ పోటీపరీక్షల్లో, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో హిస్టరీ విభాగపు ప్రశ్నలతో పోలిస్తే, ఇప్పటి పరీక్షలో హిస్టరీ ప్రశ్నలు తేలికగానే ఉన్నాయి. పెద్ద తికమకకు గురి చేయకుండా అడిగేదేదో డైరెక్టుగా ప్రశ్నలు అడిగారు. ఉదాహరణకు అల్లాఉద్దీన్ ఖిల్జీ గుర్రాల ముద్రల గురించి, మహమ్మద్ బీన్ తుగ్లక్ టోకెన్ కరెన్సీ గురించి, ఇలా మ్యాచింగ్ ఇచ్చినా అవి ప్రత్యక్ష ప్రశ్నలే. కాకపోతే లాటరీ కమిటి, దేవసమాజాలు లాంటి ప్రశ్నలు ఊహించలేము. యుద్ధాలు, సంధులపై రెండు ప్రశ్నలు అడిగారు.
- మొత్తంగా హిస్టరీలో 20 మార్కులు వరకూ పెట్టవచ్చు. ఇంకా కొంచెం పట్టుంటే 25 ప్రశ్నల వరకు జవాబులు గుర్తించగలం. ఫ్రెషర్స్ ఇంకా బాగా చదవాల్సి ఉంది.


**జాగ్రఫి -**

- గత ప్రశ్నాపత్రాలలో జాగ్రఫి ప్రశ్నలు అసలు ఊహకు అందేవి కావు. 30 ప్రశ్నలలో 10 చేస్తే చాలా గొప్పగా ఉండేది. ఈసారి ఉద్యోగార్ధులు సుమారుగా 15 ప్రశ్నలను దాటి జవాబులు గుర్తించారు. మెయిన్స్‌కు చేరడానికి జాగ్రఫి కూడా ఈసారిబాగా బాటలు వేస్తుంది. నేలలు, అడవులు, కొండలు, మామిడి జల్లులు, నదులు, ఋతు పవనాలు ఇలా చక్కగా ప్రశ్నలు వచ్చాయి.
- జి.కె. బేస్డ్ జాగ్రఫి చదివినవారు కూడా జాగ్రఫీలో మంచి మార్కులు సాధించారు.

  ఉదా. జాగ్రఫిలో ఒక జి.కె. ప్రశ్న చూడండి.
- గనుల తవ్వక పట్టణం అంటే అంకలేశ్వర్, పారిశ్రామిక పట్టణం అంటే జంషడ్‌పూర్, పరిపాలనా పట్టణం అంటే గాంధీనగర్, రక్షకదళ సైనిక ప్రదేశ పట్టణం అంటే ఉదంపూర్. వీనిలో మనకు మూడు తెలిస్తే చాలు, ఉదంపూర్‌కి ఆన్సర్ అది వస్తుంది. ఒకవేళ హిస్టరీనిగాని, జాగ్రఫీని గాని కఠినంగా ఇచ్చి ఉంటే కష్టం అయి ఉండేది. హిస్టరీ, జాగ్రఫీలలో ఉద్యోగార్ధులు మంచి మార్కులు సాధించడానికి కారణం మంచి ఫ్యాకల్టీ, మంచి బుక్స్ వల్ల ఇది సాధ్యమయింది.

**మొత్తం మీద గ్రూప్-2 ప్రిలిమ్స్ ఉగాది పచ్చడి లాగా అనిపించింది. కొంత పులుపు, కొంత ఘాటు, కొంత కారం, కొంత వగరు... ఇలా నవరసాలు కనిపించాయి. ఈసారి ప్రిలిమ్స్‌లో స్కోరింగ్ మార్కులు హిస్టరీ, జాగ్రఫి విభాగాల నుంచే వచ్చాయి.**

**గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష పూర్తయింది. 1000 ఉద్యోగాల కొరకు రమారమి ఐదులక్షల వరకు ఉద్యోగార్ధులు పోటీపడినారు. ఇపుడు కటాఫ్ ఎంత ఉండవచ్చు? అనేది ఉద్యోగార్ధుల్లో హల్‌చల్ చేస్తున్న విషయం. "హిస్టరి, జాగ్రఫి తప్పించి మిగిలిన సొసైటి, కరెంట్ అఫైర్స్ మెంటల్ ఎబిలిటి ఉద్యోగార్ధులకి చుక్కలు చూపించాయి. పేపర్ స్థాయిని బట్టి 1:50 రేషియోని బట్టి, అభ్యర్ధులకు 55 నుండి ఆపైన మార్కులు (నెగిటివ్ పోను) వస్తే భేషుగ్గా మెయిన్స్‌కి ప్రిపేరవచ్చు.**



**ఇండియన్ సొసైటి :**

- ప్లీజ్, ప్రిలిమినరీ పరీక్షను ఒక్క 15 రోజులు వాయిదా వేయండి! అని అభ్యర్ధులు మొత్తుకుంది ఇండియన్ సొసైటీ చదవటానికే. అభ్యర్ధులకి సమయం సరిపోలేదు. చాలావరకు ఎగ్జాం వాయిదా పడుతుందని ఆశించడం వల్ల ప్రిపరేషన్ ఆలస్యం అయింది. దీనిలో కొత్త సబ్జెక్ట్ 'సొసైటీ' ప్రిపరేషన్ లేట్ అయింది. చివరకి వచ్చేసరికి సమయం సరిపోలేదు. బబుల్స్ చేయడానికే సమయం చాల లేదు. అలానే సొసైటీ ప్రిపరేషన్ సమయం చాలలేదు. పైగా 'సొసైటీ' విభాగంలో ప్రశ్నలు అభ్యర్ధులకి కొత్తగా కనిపించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు.

**సామాజిక మాధ్యమాలలో ఎక్కువగా సోషియాలజీని ప్రాజెక్ట్ చేసారు. సొసైటీని కాదు. కనుక అభ్యర్ధులు పది ప్రశ్నలకు పైబడి సరైన జవాబులు గుర్తించడానికి ఇబ్బంది పడ్డారు.**

- సామాజిక మాధ్యమాలలో ఎక్కువగా సోషియాలజీని ప్రాజెక్ట్ చేసారు. సొసైటీని కాదు. కనుక అభ్యర్ధులు పది ప్రశ్నలకు పైబడి సరైన జవాబులు గుర్తించడానికి ఇబ్బంది పడ్డారు. దీనికి తోడు సొసైటీ విభాగంలో పెద్ద పెద్ద ప్రశ్నలు, చిన్న చిన్న జవాబులు. ప్రశ్నను అర్ధం చేసుకోవటానికి టైమ్ బాగా పట్టేసింది. సొసైటీ విభాగం కొంతమేరకు మెయిన్స్‌ని చేరుకోవటానికి అడ్డంకిగా నిలబడింది, ఇబ్బంది పెట్టింది.

**కరెంట్ అఫైర్స్ :**

- గతంలో ఎలా అడిగారో, ఈసారి ఈ పేపర్‌లో కూడా కరెంట్ అఫైర్స్‌ని అదేరేంజ్‌లో అడి గారు. సులువుగా లేవు. ఇంకోటి, నెల రోజుల ముందు వరకు కరెంట్‌అఫైర్స్ అడిగారు. జనవరి 25, 2024 న కేంద్రం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. దానికి అనుగుణంగానే పద్మవిభూషణ్, పద్మభూషణ్ అవార్డులను ప్రకటించారు. పరీక్షలో పద్మ అవార్డులు అడిగారు. అంటే నెల ముందు వరకు కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు అడిగారు. అవి కూడా కార్యాచరణ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు. ఒక పట్టాన జవాబుని గుర్తించలేము. లంకెలు వేసి అడిగారు. కరెంట్ అఫైర్స్‌ని ఎన్ని చదివినా ఈసారి కరెంట్ అఫైర్స్ విభాగంలో 15చేస్తే బాగా చేసినట్లే. మాగ్జిమమ్ ప్రతి ప్రశ్న భారంతో కూడుకున్నదే. కరెంట్ అఫైర్స్‌లో భాగంగానే జగనన్న పథకాల గురించి ఒక ప్రశ్న ఇచ్చి ఆశ్చర్యపరిచారు.

**మెంటల్ ఎబిలిటీలో ప్రశ్నలు విచిత్రంగా అడిగారబ్బా! పేరా పేరా ప్రశ్నలు. చదివే సరికి సమయం చాలలేదు. అసలు గ్రూప్స్ అంటేనే ఎక్కువగా రాసేది ఆర్ట్స్ అభ్యర్ధులు. పాపం వీరికి ఒరిజినల్ మాథ్స్ తోకూడిన మెంటల్ ఎబిలిటి, లెక్కలు ఇస్తే చుక్కలు కనపడవా?**

**మెంటల్ ఎబిలిటి :**

- అదేదో విచిత్రంగా అడిగారబ్బా! పేరా పేరా ప్రశ్నలు. చదివేసరికి సమయం చాలలేదు. అర్ధం కావటానికి ప్రశ్నను రెండు మూడుసార్లు చదువుదాం అంటే చివరికి వచ్చేసరికి అదే పేరాలోని మొదటి మ్యాటర్‌ని మర్చి పోవటం.. అంతా మ్యాజిక్‌లా జరిగింది.
- ప్రశ్నలు అడిగే ఎగ్జామినర్ కన్నా కొంత మీనింగ్ తెలిసుండాలి. సమయం స్వల్పం. ఇంతింత పెద్ద ప్రశ్నలు అడిగితే జవాబులు ఎలా గుర్తించాలి?

  అసలు గ్రూప్స్ అంటేనే ఎక్కువగా రాసేది ఆర్ట్స్ అభ్యర్ధులు. పాపం వీరికి ఒరిజినల్ మెంటల్ ఎబి లిటి, లెక్కలు వగైరా చూపిస్తే చుక్కలు కనపడవా? అదే జరిగింది. కనుక కొంతమంది అభ్యర్ధులు నెగిటివ్ మార్కు అన్న సంగతి కూడా మర్చిపోయి, సమయం చాలక ఏదో ఒక జవాబుని బబుల్ చేసి వచ్చేసారు. వీరి దృష్టిలో 150 ప్రశ్నలకు బబుల్ చేయటమే లక్ష్యంగా కనిపించింది.
- మొత్తం మీద గ్రూప్-2 ప్రిలిమ్స్ రాబోతున్న ఉగాది పచ్చడి లాగా అనిపించింది. కొంత పులుపు, కొంత ఘాటు, కొంత కారం, కొంత వగరు... ఇలా నవరసాలు కనిపించాయి.

**ఇంతకీ మరి కటాఫ్ ఎంత?**

- ఇంతకీ మరి కటాఫ్ ఎంత? అని ఆలోచిస్తే పేపర్ స్థాయిని బట్టి 1:50రేషియో అమలుచేస్తే, (ఏపీపీఎస్సీ *గ్రూప్..2* నోటిఫికేషన్‌లో రేషియో వివరాలు ఇలా పేర్కొంది (Candidates will be short listed to the Mains Examination in the ratio as may be decided by the Commission at an appropriate time as per G.O.Ms.No.5, General Administration(Ser-A)Dept., dt:5.01.2018) 55నుండి ఆపైన మార్కులు (నెగిటివ్ పోను) వస్తే భేషుగ్గా మెయిన్స్‌కి కూర్చోవచ్చు. అయితే ఈ కటాఫ్ ఒక అంచనా మాత్రమే. మళ్ళీ చెపుతున్నాను.

  పేపర్ కాఠిన్యతను బట్టి మరియు 1:50 మెయిన్స్‌కి తీస్తారు కాబట్టి సుమారు 50 వేలమంది మెయిన్స్‌కి ఎంపిక అవుతారు కాబట్టి ఈరెండు క్రయిటీరియాలను బట్టి అభ్యర్ధుల కటాఫ్ అంచనా వేయటం జరిగింది.
- ఈసారి ప్రిలిమ్స్‌లో స్కోరింగ్ మార్కులు హిస్టరీ, జాగ్రఫి కనుక ఈ రెండు విభాగాలలో బాగా జవాబులు గుర్తించిన వారికి స్కోరింగ్ పెరుగుతుంది కనుక ఈ రెండు విభాగాలలో స్కోరింగ్ పెరిగినవారు కూడా మెయిన్స్‌కి ప్రిపేర వ్వచ్చు. ఎందుకంటే మిగిలిన సొసైటి, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటి విభాగాలలో అందరికీ మాగ్జిమమ్ కామన్‌గా మార్కులు వస్తాయి. దీనికి తోడు ఈ మూడు విభాగాలు కాఠిన్యతను కలిగి ఉన్నాయి. ఏతావాతా చివరగా నేను చెప్పేదేమంటే ఈసారి మిమ్మలను మెయిన్స్ కాంపౌండ్‌లోకి తీసుకెళ్ళే రెండు సబ్జెక్టులు హిస్టరి, జాగ్రఫి.
- "హిస్టరి, జాగ్రఫి తప్పించి మిగిలిన సొసైటి, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటి ఉద్యోగార్ధులకి చుక్కలు చూపించాయి. హిస్టరి, జాగ్రఫీలలో మంచి స్కోర్ చేయడానికి కారణం మంచి ఫ్యాకల్టీ మరియు మంచి బుక్స్ కావడం విశేషం"



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**వచ్చే సంచికలో ......................**

- గ్రూప్-2 మెయిన్స్ ప్రిపరేషన్ వ్యూహాలు
- ఏ సబ్జెక్టులు మిమ్మలను గ్రూప్-2 జాబ్‌లో కూర్చోబెడతాయి...?
- ఏ సబ్జెక్టులు మీ ప్రిపరేషన్‌ని ప్రమాదంలో పడవేసే అవకాశాలున్నాయి...?
- ఏ సబ్జెక్టుల్లో కామన్‌గా మార్కులు వస్తాయి ......

తదితరాలు..... 6-3-2024 ప్రజ్ఞలో......

# భారతదేశ చరిత్ర

# శివాజీ పాలనా వ్యవస్థ

- శివాజీ క్రీ.శ.1627లో మహారాష్ట్రలోని శివనేరీలో షాజీభోన్స్లే, జిజియాబాయిలకు జన్మించాడు.
- దాదాజీ కొండదేవ్ అతని సంరక్షకుడు.
- పూనా జాగీర్ ఆయనకు తండ్రి నుంచి వారసత్వంగా లభించింది.
- దాదాజీ కొండదేవ్ మృతి తర్వాత జాగీర్‌పై శివాజీకి సంపూర్ణ అధికారం లభించింది.
- జావ్లి ప్రాంతాన్ని ఛందారావ్ మోరే అనే మరాఠా నేత నుంచి జయించాడు. దీంతో అతని జైత్రయాత్ర ప్రారంభమైంది. అతి త్వరలో మావల ప్రాంతానికి ప్రధాన నేతగా అవతరించాడు. మావలి పదాతి దళాలు, ఇతని సైన్యంలో బలమైన భాగంగా రూపొందాయి.
- శివాజీ సామ్రాజ్యవ్యాప్తి బీజాపూర్, మొగలులకు కంటగింపయింది.
- బీజాపూర్ రాజ్య భూభాగాలపై శివాజీ దాడి చేయడం ప్రారంభించాడు. దీంతో అతనిని శిక్షించడానికి బీజాపూర్ సుల్తాన్ ఆదిల్‌షాహీ అఫ్జల్‌ఖాన్‌ను పంపించాడు. కాని శివాజీ అఫ్జల్‌ఖాన్‌ను హతమార్చాడు.
- మొగల్ పాదుషా అయిన ఔరంగజేబు కూడా శివాజీని కట్టడి చేయడానికి 1660లో దక్కన్ గవర్నర్ అయిన షయిస్తఖాన్‌ను నియమించాడు. అయితే శివాజీ ఎంతో వీరోచితంగా షయిస్తఖాన్ సైనిక శిబిరంపై దాడి చేయడంతో అతడు పారిపోయాడు.
- 1664లో శివాజీ గుజరాత్‌లోని సూరత్‌ను దోపిడి చేశాడు.
- శివాజీని అణచడానికి మరోసారి ఔరంగజేబు అంబర్ రాజా అయిన జయ్‌సింగ్‌ను 1665లో నియమించాడు. జయ్‌సింగ్ శివాజీని పురంధర్‌లో ముట్టడించాడు. ఫలితంగా ఇరువురు మధ్య అదే ఏడాది పురంధర్ సంధి కుదిరింది.
- పురంధర్ సంధిలోని ప్రధాన షరతులు : శివాజీ తన అధీనంలోని 23 కోటలను తిరిగి ఇచ్చివేయాలి. అందుకు ప్రతిగా బీజాపూర్‌లోని కొన్ని భాగాల మీద మొగలులు శివాజీ హక్కును గుర్తిస్తారు. శివాజీ కుమారుడికి 5000 మన్సబ్‌ను మంజూరు చేస్తారు.
- ఔరంగజేబు కోరిక మేరకు శివాజీ ఆగ్రా సందర్శించాడు. అక్కడ మొగలుల చేతిలో శివాజీ బందీ అయ్యాడు. మాయోపాయంతో 1666లో ఆగ్రా నుంచి తప్పించుకుని తిరిగి మహారాష్ట్రకు వచ్చాడు.
- నాలుగేళ్ల పాటు సైనిక దండయాత్రలు చేసి, తాను పోగొట్టుకున్న కోటలు, భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు.
- క్రీ.శ.1674లో రాయగఢ్‌లో పట్టాభిషేకం చేసుకుని ఛత్రపతి అనే బిరుదును పొందాడు. 'హైందవ ధర్మోద్ధరక' అనే బిరుదు కూడా ఈయనకు ఉంది.
- గోల్కొండ పాలకులైన కుతుబ్‌షాహీలతో మైత్రి చేసుకుని, బీజాపూర్, కర్నాటక రాజ్యాలపై దాడి చేశాడు. ఈ దాడులలో తమిళనాడులోని జింజి, వెల్లూరు ప్రాంతాలను ఆక్రమించాడు.
- నూతనంగా జయించిన భూభాగాలను కుతుబ్‌షాతో పంచుకోవడానికి తిరస్కరించాడు. క్రీ.శ.1680లో శివాజీ మరణించాడు.

**శివాజీ పాలన**

- శివాజీ పాలనను ప్రధానంగా కేంద్ర, రెవిన్యూ, సైనిక పాలనలుగా విభజించవచ్చు.

**కేంద్రపాలన**

- శివాజీకి అష్టప్రధానులు అనే ఎనిమిది మంది మంత్రులు సాయపడేవారు. వారిపేర్లు, పదవులు, విధులు ఇలా ఉన్నాయి.

1. **పీష్వా:** ఆర్థిక, సాధారణ పరిపాలనా మంత్రి. మంత్రులలో కెల్లా అత్యంత శక్తివంతుడు. శివాజీ తదనంతర కాలంలో మరాఠా రాజకీయాలలో పీష్వాలు కీలక పాత్ర పోషించారు.
2. **సేనాపతి:** ఇతనినే సార్-ఇ-నౌబత్ లేదా సైన్యాధికారిగా వ్యవహరిస్తారు.
3. **అమాత్య:** ఇతనినే మజుందార్ లేదా మహాగణకుడి (అకౌంటెంట్ జనరల్)గా వ్యవహరిస్తారు.
4. **వకేనవిస్:** నిఘా, తపాలాలు, గృహ వ్యవహారాల మంత్రి.
5. **సచివ్:** ఇతనినే సురునవిస్ లేదా ఉత్తర ప్రత్యుత్తరాల మంత్రిగా వ్యవహరిస్తారు.
6. **సుమంత లేదా దబీర్:** విదేశీ వ్యవహారాల మంత్రి.
7. **న్యాయాధీశుడు:** న్యాయమూర్తి
8. **పండితరావ్:** ధర్మాదాయ, మత వ్యవహారాల మంత్రి.

అహ్మద్‌నగర్‌కు చెందిన మాలిక్ అంబర్ చేసిన సంస్కరణల ఆధారంగా శివాజీ పరిపాలన ఆధారపడింది.

**రెవిన్యూ పాలన**

- శివాజీ రాజ్యాన్ని స్వరాజ్యంగా వ్యవహరించేవారు. రాజ్యాన్ని రెవిన్యూ ప్రాంతాలుగా విభజించారు.
- దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు, పాటిల్‌లు, కులకర్ణిలు వంటి పేర్లతో పిలిచే అనువంశికమైన రెవిన్యూ అధికారుల హోదాల్లో పలు మార్పులు వచ్చాయి.
- స్వరాజ్యం మీద మాత్రమే కాకుండా, చట్టబద్ధంగా



మొగల్, దక్కన్ రాజ్యాలలో భాగంగా ఉన్న అనిశ్చిత భూభాగం మీద చౌత్, సర్దేశ్‌ముఖి అనే పన్నులను విధించాడు.

- చౌత్ అనగా భూమిశిస్తులో నాల్గవ వంతు. ఈ పన్నును చెల్లించినట్లయితే, ఆ ప్రాంతంపై మరాఠాలు దాడులు చేయరు.
- సర్దేశ్‌ముఖి అంటే మరాఠాలకు వంశపారంపర్యంగా హక్కులున్న మహారాష్ట్ర భూముల మీద అదనంగా 10 శాతం లెవీని విధించడం జరిగేది.

**సైనిక పాలన**

- కిందిస్థాయి సైనికులకు జీతాలను నగదు రూపంలో చెల్లించేవారు. ఉన్నతాధికారులు, నాయకులకు సరంజామ్ లేదా మొకాసా లేదా జాగీర్ ఆదాయాలను జారీ చేసే వారు.
- సైన్యంలో పదాతిదళం, అశ్విక దళం, నౌకాదళాలు ఉండేవి.
- రాజ్యరక్షణలో కోటలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి.

**శివాజీ వారసులు**

1. **శంభాజీ**

- చివరి గొప్ప మొగల్ పాదుషా అయిన ఔరంగజేబుపై ఆయన కుమారుడు అక్బర్ తిరుగుబాటు చేశాడు. అయితే శంభాజీ అక్బర్‌కు మద్దతు ఇచ్చాడు. తండ్రికి వ్యతిరేకంగా పోరాడటంలో అక్బర్ వైఫల్యం చెంది, చివరకు 1687లో పర్షియాకు పారిపోయాడు.
- అక్బర్‌కు మద్దతు ఇచ్చినందుకు సంగమేశ్వర్‌లో మొగలులు శంభాజీని ఉరితీశారు.

2. **రాజారామ్**

- మొగలులు దాడిచేయడంతో రాజారామ్ 1689లో రాయ్‌గఢ్ నుండి తమిళనాడులోని జింజికి పారిపోయాడు. 1698 వరకు జింజిని పాలించాడు.
- మొగలులు శంభాజీ భార్యాపుత్రులతో సహా రాయ్‌గఢ్‌ను పట్టుకున్నారు.
- జింజి కూడా 1698లో మొగలుల వశం కావడంతో రాజారామ్ మహారాష్ట్రలోని విశాల్‌గఢ్‌కు పారిపోయాడు.

3. **రెండో శివాజీ, తారాబాయి**

- తల్లి సంరక్షణలో రెండో శివాజీ (రాజారామ్ మైనర్ కుమారుడు) అధికారంలోకి వచ్చాడు.

4. **సాహు**

- మొగలు చక్రవర్తి 1వ బహదూర్‌షా ఇతనిని విడుదల చేయడంతో తారాబాయికి, సాహుకు మధ్య అధికారం కోసం అంతర్యుద్ధం ప్రారంభమైంది. 1708లో జరిగిన ఖేద్ యుద్ధంలో సాహు తారాబాయి సైన్యాన్ని ఓడించి, సతారాను ఆక్రమించాడు. చివరకు క్రీ.శ.1714లో సాహు చేతిలో తారాబాయి సంపూర్ణంగా ఓడిపోయి బందీ అయింది.
- ఇతని కాలంలో పీష్వాల అధికారం అధికమయింది. మరాఠాల రాజ్యం మరాఠాల కూటమిగా అవతరించింది.

**నమూనా ప్రశ్నలు**

1. ఈ కిందివానిలో ఎవరు పీష్వా పదవిని అత్యంత శక్తివంతమైనదిగా తీర్చిదిద్దారు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. రెండో బాజీరావు
   సి. బాలాజీ బాజీరావు డి. సవాయ్ మాధవరావు
2. శివాజీ తర్వాత గొరిల్లా వ్యూహాలకు గొప్ప కర్తగా ఎవరు ప్రసిద్ధి చెందారు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. బాజీరావు
   సి. బాలాజీ బాజీరావు డి. నారాయణరావు
3. సాహు అంతిమ విజయం సాధించడానికి మూలకారకుడు ఎవరు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. రెండో బాజీరావు
   సి. బాలాజీ బాజీరావు డి. సవాయ్ మాధవరావు
4. బాజీరావు పీష్వా కాలంలో జరిగిన ప్రధాన సైనిక విజయాలు ఏవి?
   1. జంజీరా సిద్దీల ఓటమి, బహిష్కారం
   2. భోపాల్ సమీపంలో నిజామ్- ఉల్- ముల్క్ ఓటమి
   3. పోర్చుగీసు వారి నుంచి బస్సెయిన్, శాల్సెట్టిల స్వాధీనం
   4. దురాయ్ సరాయ్ ఒప్పందం
   ఎ. 1,2 మాత్రమే బి. 2,3 మాత్రమే
   సి. 3,4 మాత్రమే డి. పైవన్నీ
5. ఈకిందివారిలో ఏ పీష్వా 1719 సంవత్సరంలో సయ్యద్ సోదరులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా మొగలు చక్రవర్తి ఫరూక్‌సియర్ సాహును స్వరాజ్యం రాజుగా గుర్తించాడు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. రెండో బాజీరావు
   సి. బాలాజీ బాజీరావు డి. సవాయ్ మాధవరావు
6. దురాయ్ సరాయ్ ఒప్పందం కుదుర్చుకుని నిజామ్ ఉల్ ముల్క్ నుంచి మాల్వా, బుందేల్‌ఖండ్‌లను పొందిన పీష్వా ఎవరు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. బాజీరావు
   సి. రెండో బాజీరావు డి. నారాయణ రావు
7. క్రీ.శ. 1749 తర్వాత రాజ్య వ్యవహారాల నిర్వహణను తన చేతుల్లోకి తీసుకున్న వారు ఎవరు?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. బాలాజీ బాజీరావు
   సి. రెండో బాజీరావు డి. నారాయణ రావు
8. ఏ పీష్వా కాలంలో మరాఠాల అధికారం అత్యున్నత స్థానం అందుకుంది?
   ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. రెండో బాజీరావు
   సి. బాలాజీ బాజీరావు డి. సవాయ్ మాధవరావు
9. ఏ మొగలు చక్రవర్తికి, పీష్వా బాలాజీ బాజీరావుకి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం వాయువ్య ప్రాంతాల నుంచి, చౌత్, ఆగ్రా, అజ్మీర్ ప్రాంతాలకు చెందిన మొత్తం ఆదాయాలు మరాఠాలకు లభిస్తాయి?
   ఎ. అహ్మద్ షా బి. 2వ మహ్మద్‌షా
   సి. ఔరంగజేబు డి. ఫరుక్ సియర్
10. ఈకిందివారిలో నానాసాహెబ్‌గా ప్రసిద్ధి పొందిన వారు ఎవరు?
    ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. బాలాజీ బాజీరావు
    సి. రెండో బాజీరావు డి. నారాయణరావు
11. ఏ సంవత్సరంలో 3వ పానిపట్టు యుద్ధంలో అహ్మద్‌షా అబ్దాలీ చేతిలో మరాఠాలు ఓడిపోయారు?
    ఎ. 1761 బి. 1762
    సి. 1763 డి. 1765
12. ఏ రాజ్యం యొక్క సైనిక, రాజకీయ కార్య కలాపాలలో షాజీభోన్స్లే కీలక పాత్ర పోషించాడు?
    ఎ. అహ్మద్‌నగర్ బి. బీజాపూర్
    సి. బీదర్ డి. గోల్కొండ
13. శివాజీ పరిపాలనకు సంబంధించి ఈ కింది వానిలో సరైన అంశమేది?
    1. శివాజీ పరిపాలన కాలంలో అన్నాజీదత్తూ అనేక రెవిన్యూ సంస్కరణలను చేపట్టాడు.
    2. మొత్తం పంటలో 2/5 వంతు భూమి శిస్తుగా నిర్ణయించారు.
    3. కర్కూన్‌లు శివాజీ పరిపాలనా కాలంలో నియమించబడిన రెవిన్యూ అధికారులు.
    4. శివాజీ మంత్రులలో పీష్వాను ముఖ్య ప్రధాన్ అంటారు.
    5. శివాజీ మంత్రులలో న్యాయాధీశ్, పండితరావులు యుద్ధరంగానికి వెళ్లని మంత్రులు.
    ఎ. 1,2,3 బి. 2,3,4
    సి. 3,4,5 డి. పైవన్నీ
14. శివాజీ ఏ సంవత్సరంలో మరణించాడు?
    ఎ. క్రీ.శ.1680 బి. క్రీ.శ.1676
    సి. క్రీ.శ.1683 డి. క్రీ.శ. 1689
15. ఏ పీష్వా కాలంలో మరాఠా రాజ్యాల కూటమి వ్యవస్థ ప్రారంభమైంది?
    ఎ. బాలాజీ విశ్వనాథ్
    బి. బాజీరావు సి. బాలాజీ బాజీరావు
    డి. సవాయ్ మాధవరావు
16. 'కాండం నరికేద్దాం, కొమ్మలు వాటంతటవే పడిపోతాయి' అని పలికిన మరాఠా పీష్వా ఎవరు?
    ఎ. బాలాజీ విశ్వనాథ్ బి. మొదటి బాజీరావు
    సి. రెండో బాజీరావు డి. నారాయణ రావు

(ఫిబ్రవరి 19 శివాజీ జయంతి)

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1)ఎ | 2)ఎ | 3)ఎ | 4)డి | 5)ఎ |
| 6)బి | 7)బి | 8)ఎ | 9)ఎ | 10)బి |
| 11)ఎ | 12)ఎ | 13)డి | 14)ఎ | 15)బి |
| 16)బి | | | | |

KGH ACADEMY HYDERABAD

# GENERAL ENGLISH for All Competitive Exams




## SENTENCE IMPROVEMENT

01. You must **cut off** your expenses if you want to save money.
(a) cut out
(b) cut down on
(c) cut for (d) cut up

02. He is a weak student and somehow **pulled over** the exams.
(a) pulled through
(b) pulled down
(c) pulled up
(d) pulled together

03. Manthan and Pranav (**sang together In a concert**).
(a) chanted together in a show
(b) enunciated together in a show
(c) enjoined together in a show
(d) articulated together in a show

04. The story did not **go by** well enough.
(a) go through (b) go down
(c) go off (d) go into

05. The ship sank because the engineer **has not called for** help,
(a) was not call for help
(c) will not call for help

06. What **exactly is your** problem with me?
(a) definitely is your
(b) entirely is your
(c) finally is your
(d) No Improvement required

07. How did you **come about** his purse?
(a) come Into
(b) come off (c) come out
(d) come by

08. Identify the sentence that correctly uses the indefinit article.
(a) 'Amateur' is a noun which refers to a person who takes Part in an activity as a hobby or for pleasure and not as a job.
(b) 'Amateur' is a noun which refers to a person who takes Part in an activity as a hobby or for pleasure and not as an job
(c) 'Amateur' is a noun which refers to an person who takes Part in an activity as a hobby or for pleasure and not as a job.
(d) 'Amateur' is a noun which refers to a person who takes Part in an activity as a hobby or for pleasure and not as a job.

09. She paid a high price for the clothes she **brought at** the boutique.
(a) bring at (b) bought at
(c) No substitution required
(d) brought to

10. By the time his friends woke up, he had already **begun** his I journey.
(a) begin
(b) No substitution required
(c) began
(d) beginning

11. His last trip around the world **taking a toll** on his health.
(a) took a toll
(b) taken a toll
(c) No substitution required
(d) take a toll

12. Football fans **are feeling proud of their teams** when they win.
(a) felt proud to their teams
(b) feel proud of their teams
(c) are feel to proud of their teams
(d) feeling proud of their teams

13. The **child felt down** from a great height.
(a) child fallen down
(b) child fall down
(c) child fell down
(d) child falling down

14. Sheila always **went to Get** ice cream with her dad on Tuesdays.
(a) had gotten (b) gone to get
(c) went to got
(d) No improvement required

15. Sia is always afraid **of loosing** her favorite doll.
(a) of losing (b) to loosing
(c) No substitution required
(d) for loosing

16. The application of the medicine seemed to pain.
(a) No substitution required
(b) lesion
(c) lessen (d) lessoned

17. The flames of the fire **leap into** the air.
(a) No substitution required
(b) leap in
(c) leapt into
(d) leaping into

18. With **tear eyes,** she said goodbye to her dear friend.
(a) teary eyes (b) tear up eyes
(c) No substitution required
(d) tearing eyes

19. You must not **Insists on help** people who don't want it.
(a) insist for helping
(b) insist on helping
(c) insists of help
(d) insist to help

20. She has checked everything she needs **before started**
(a) before starts work
(b) before start to working
(c) before start working
(d) before starting work

21. I **like to meeting of people** who have travelled widely.
(a) like meeting people
(b) like meet to people
(c) like to be meeting people
(d) will like meeting with people

22. Vicky and Deepa (tries their level best) to run from the ritual.
(a) had tries their level best
(b) try their level best
(c) have try their level best
(d) tries their best level

23. Covid- 19 pandemic has resulted in (an slow change in flowing of capital) generated by workers.
(a) an deliberate change to flow of capital
(b) a sluggish change in the flow of capital
(c) an abrupt change in the flow of capital
(d) an sudden change to flow of capital

24. In order to succeed in life, we need to work **instead waste time**.
(a) despite wasting time
(b) No improvement required
(c) in spite of wasting time
(d) instead of wasting time

25. Identify the sentence that correctly uses the indefinite article
(a) Cloud seeding involves use of chemicals that target rain-bearing clouds above a catchment area such as an river, reservoir or an lake.
(b) Cloud seeding involves use of chemicals that target rain-bearing clouds above a catchment area such as a river, reservoir or a lake
(c) Cloud seeding involves use of chemicals that target rain-bearing clouds above an catchment area such as a river, reservoir or an lake.
(d) Cloud seeding involves use of chemicals that target rain-bearing clouds above an catchment area such as an river, eservoir or a lake

26. Jeremy does not like to discuss his personal problems openly.
(a) No substitution required
(b) personal problem
(c) personal problems
(d) person problem

27. **Learning a poem by heart** is meaningless if you do not understand it.
(a) To learning a poem at heart
(b) no improvement required
(c) Learning a poem in heart
(d) Learn a poem by heart

28. Keep the dog tied indoors; **however**, it may bite some stranger.
(a) No Improvement
(b) else
(c) yet (d) still

29. The apple tree was **loaded of** fruit.
(a) No Improvement
(b) loaded with
(c) loaded from
(d) laden with

30. She is **as good** if not better than her sister.
(a) No Improvement
(b) as good as
(c) good as
(d) more good

31. The first step **in making a kite is to fasten** two sticks of bamboo together in the form of a cross.
(a) in making a kite is to be fastened
(b) in making a kite is to fastening
(c) into making a kite is fasten
(d) no improvement required

32. Keep him at arm's length **lest you may not** repent in the long run.
(a) or you may not
(b) No Improvement
(c) unless you may
(d) lest you should

33. The scientists are busy **to explore** new ideas.
(a) exploring
(b) No Improvement
(c) for exploring
(d) to be exploring

34. Nobody was interested in the fish **Who Gopal had catch** from the river.
(a) which Gopal had catch
(b) no improvement required
(c) who Gopal had caught
(d) which Gopal had caught

### KEY

1. b 2. a 3. a 4. b 5. b 6. d 7.d 8. a 9. b 10.b 11. a 12. b 13. c 14.d 15.a 16. c 17.c 18. a 19. b 20. d 21. a 22.b 23. d 24.d 25. b 26. c 27. b 28.b 29.d 30.b 31.d 32. d 33. a 34.d

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# విద్య, ఉద్యోగ సమాచారం




**టీఎస్ పీఈసెట్-2024 షెడ్యూల్ విడుదల.**

టీఎస్ పీఈసెట్-2024 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్ మల్లేష్ కలిసి విడుదల చేశారు. టీఎస్ పీఈసెట్ ద్వారా బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది టీఎస్ పీఈసెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తోంది.

- మార్చి 14 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.
- దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ మే 15. ఆలస్య రుసుముతో మే 31వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు.
- జూన్ 10 నుంచి 13వ తేదీ మధ్యలో టీఎస్ పీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించనున్నారు.

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ట్రెయినీ ఇంజినీర్ పోస్టులు**

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 47
- పోస్టులు: ట్రెయినీ ఇంజినీర్
- విభాగాలు: సీఎస్‌ఈ, ఐటీ
- దరఖాస్తు చివరితేదీ: మార్చి 7
- వెబ్‌సైట్: www.bel-india.in

**ఎన్‌టీపీసీలో డిప్యూటీ మేనేజర్ పోస్టులు**

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ)లో డిప్యూటీ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 110
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్
- విభాగాలు: ఎలక్ట్రికల్, మెకానికల్, సీ అండ్ ఐ, సివిల్
- దరఖాస్తు(ఆన్‌లైన్‌లో) చివరితేదీ: మార్చి 8
- వెబ్‌సైట్: www.ntpc.co.in

**ఐటీడీసీలో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు**

ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐటీడీసీఎల్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్, చెఫ్, అసిస్టెంట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, చెఫ్, అసిస్టెంట్ లెక్చరర్
- విభాగాలు: ఈవెంట్స్, హెచ్‌వో, లీగల్, సివిల్ తదితరాలు
- దరఖాస్తు చివరితేదీ: మార్చి 14
- వెబ్‌సైట్: www.itdc.co.in

**ఎయిర్‌పోర్ట్స్ అథారిటీలో 490 పోస్టులు**

ఆర్కిటెక్చర్, సివిల్, ఎలక్ట్రికల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర విభాగాలలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి న్యూఢిల్లీలోని ప్రభుత్వ రంగ సంస్థ- ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్/ ఎంసీఏ ఉత్తీర్ణతతో పాటు వ్యాలిడ్ గేట్ 2024 స్కోరు ఉండాలి. దరఖాస్తుల ప్రక్రియ ఏప్రిల్ 02 నుంచి ప్రారంభంకానుండగా.. మే




01వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

- మొత్తం పోస్టులు : 490
- పోస్టులు : జూనియర్ ఎగ్జిక్యూటివ్
- విభాగాలు : ఆర్కిటెక్చర్, సివిల్, ఎలక్ట్రికల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితరాలు.
- అర్హతలు : పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్/ ఎంసీఏ ఉత్తీర్ణతతో పాటు వ్యాలిడ్ గేట్ 2024 స్కోరు ఉండాలి.
- వయసు : 01/05/2024 నాటికి 27 సంవత్సరాలు మించకూడదు.
- జీతం : నెలకు రూ.40,000-1,40,000.
- దరఖాస్తు రుసుము: రూ.300
- దరఖాస్తుల స్వీకరణకు ప్రారంభ తేదీ : ఏప్రిల్ 02
- దరఖాస్తులకు చివరి తేదీ: మే 01
- వెబ్‌సైట్ : https://www.aai.aero/

**కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్టు పోస్టులు**

హైదరాబాద్ గచ్చిబౌలిలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్టు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- పోస్టులు: కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, స్టాఫ్ నర్స్, ఎడ్యుకేషనల్ కౌన్సెలర్, స్పెషల్ ఎడ్యుకేటర్, స్పోర్ట్స్ కోచ్, డ్యాన్స్ కోచ్, ఆర్ట్ కోచ్, డాక్టర్, టీజీటీ, పీఆర్‌టీ
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: ఫిబ్రవరి 24
- వెబ్‌సైట్: https://gachinawli.kvs.ac.in

**సింగరేణిలో 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల**

సింగరేణి బొగ్గు గనుల సంస్థలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ (మైనింగ్) పోస్టులు 139, మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఐఈ) పోస్టులు 10, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ పోస్టులు 10, మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రోజియాలజిస్ట్) పోస్టులు 2, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) పోస్టులు 18, మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఏ) పోస్టులు 22, మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్సనల్) పోస్టులు 22, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ పోస్టులు 3, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 30 ఉన్నాయన్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో సబ్ ఓవర్సీస్ ట్రైనీ (సివిల్) పోస్టులు 16 భర్తీ చేస్తారు.

- మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులకు మార్చి 18వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు.
- వైద్యాధికారి పోస్టు మినహా మిగిలిన పోస్టులకు గరిష్ట వయోపరిమితి 30 ఏళ్లుగా నిర్ణయించారు. వైద్యాధికారి పోస్టులకు గరిష్ట వయోపరిమితి 45 ఏళ్లుగా నోటిఫికేషన్‌లో వెల్లడించారు. మిగిలిన అన్ని పోస్టుల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 ఏళ్ల వరకు గరిష్ట వయోపరిమితి మినహాయింపు ఇచ్చారు. ప్రస్తుతం సింగరేణిలో ఉద్యోగాలు నిర్వహిస్తోన్న వారికి మాత్రం వయోపరిమితిలో ఎలాంటి మినహాయింపు లేదని ప్రకటనలో స్పష్టం చేశారు.

పూర్తి వివరాలు మార్చి 1వ తేదీన విడుదల చేసే నోటిఫికేషన్‌లో తెలుసుకోవాలని, ఇతర పూర్తి వివరాలకు సింగరేణి సంస్థ వెబ్‌సైట్ లోని 'కెరీర్'విండోను సందర్శించాలని సంస్థ యాజమాన్యం అభ్యర్థులకు సూచించింది.

**టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ రాత పరీక్షల ఫలితాలు**

పలు ఉద్యోగ రాత పరీక్షలకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫిబ్రవరి 21 విడుదల చేసింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ ఉద్యోగాలు, అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ డిపార్టుమెంట్‌లోని అగ్రికల్చర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష ఫలితాలు టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థులు టీఎస్‌పీఎస్‌సీ అధికారిక వెబ్‌సైట్ లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చని పేర్కొంది. మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులకు త్వరలోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు నిర్వహిస్తామని తెలిపింది. గత యేడాది మే నెలలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఉద్యోగాలకు, ఆగస్టులో అకౌంట్స్ ఆఫీసర్స్ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన వారి జాబితాను త్వరలో విడుదల చేస్తామని, అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్‌సీ పేర్కొంది.

**టీఎస్పీయస్సీ గ్రూప్-2, 3లో అదనపు పోస్టులు**

టీఎస్‌పీఎస్సీ 2022 గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనపు పోస్టులు కలిపే అవకాశం ఉంది. గ్రూప్-1 మాదిరే ఈ రెండు ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ అదనంగా పోస్టులు కలపాలనేది ప్రభుత్వ యోచన. 2022 గ్రూప్-2 నోటిఫికేషన్‌లో 18 విభాగాల్లో 783 ఖాళీలు ఉన్నాయి. గ్రూప్-3 కింద మొత్తం 1375 ఖాళీలు ఉన్నాయి.

అప్పటి నుంచి ఇప్పటివరకు పెరిగిన పోస్టులతో అనుబంధ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఎన్‌టీపీసీలో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు**

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ)లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్ (సేఫ్టీ) అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 8
- వెబ్‌సైట్: www.ntpc.co.in

**మార్చి 17వ తేదీన గ్రూప్1 పరీక్ష**

మార్చి 17వ తేదీన గ్రూప్1 పరీక్ష యథావిధిగా ఉంటుందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మవద్దని ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ స్పష్టం చేశారు. పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

899 గ్రూప్-2 ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ ఫిబ్రవరి 25 నిర్వహించిన గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. జూన్ లేదా జులైలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ తెలిపారు.

## రైల్వేలో 9000 ఉద్యోగాలు



దేశవ్యాప్తంగా వివిధ రైల్వే రీజియన్లలో మొత్తం 9,000 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటనను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు మార్చి 9వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఏప్రిల్ 8వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు.

**పోస్టుల వివరాలు..**

మొత్తం పోస్టుల సంఖ్య పోస్టుల సంఖ్య: 9000
టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టుల సంఖ్య: 1,100
టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టుల సంఖ్య: 7,900

**దరఖాస్తు ఫీజు**

దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులు రూ.250. జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.500 చెల్లించాలి.

**రీజియన్లు పోస్టుల వివరాలు**

అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్ ఆర్‌ఆర్‌బీ రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

**ఎంపిక విధానం**

రాత, వైద్య పరీక్షలు తదితరాల ఆధారంగా ఉద్యోగాల ఎంపిక ఉంటుంది. జులై 1, 2024 నాటికి టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టులకైతే 18 నుంచి 36 ఏళ్లు, టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకైతే 18 నుంచి 33 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. టెక్నీషియన్ గ్రేడ్-I సిగ్నల్ పోస్టులకు నెలకు రూ.29,200, టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకు నెలకు రూ.19,900 వరకు జీతంగా చెల్లిస్తారు. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. విద్యార్హతలు, ఎంపిక విధానం, సిలబస్ వంటి వివరాలు వివరణాత్మక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలుసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీల వివరాలు..**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: మార్చి 9, 2024.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 8, 2024.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 3000 పోస్టులు




ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ రంగ సంస్థల్లో ఒకటైన ముంబయిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సీబీఐ), హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్.. దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకుల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి లేదా విద్యాసంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. రాత పరీక్ష, లోకల్ లాంగ్వేజ్ టెస్ట్, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్, ధ్రువపత్రాల పరిశీలన ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభంకాగా.. మార్చి 6 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

**మొత్తం పోస్టులు :**
300 (తెలంగాణలో- 96, ఏపీలో 100 ఖాళీలు ఉన్నాయి.)

**అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి లేదా విద్యాసంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, లోకల్ లాంగ్వేజ్ టెస్ట్, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్, ధ్రువపత్రాల పరిశీలన ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

**వయసు :** 2024 మార్చి 30 నాటికి 20 ఏళ్ల నుంచి 28 ఏళ్లలోపు ఉండాలి.

**దరఖాస్తు ఫీజు :** రూ.800

**శిక్షణ కాలం :** ఏడాది

స్టైపెండ్ : రూ.15,000

**దరఖాస్తులకు చివరితేదీ :** మార్చి 6

**పరీక్ష తేదీ** : మార్చి 10

**వెబ్‌సైట్** : https://nats.education.gov.in/

# సివిల్ సర్వీసెస్-2024



**ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత సర్వీసుల భర్తీకై నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. 1056 పోస్టులతో వెలువడిన ఈ భారీ నోటిఫికేషన్ ఉద్యోగార్థులలో నూతనోత్సాహాన్ని నింపింది. నోటిఫికేషన్ వివరాలు, ప్రిపరేషన్ విధానంతో పాటు సివిల్స్ సాధనకై అభ్యర్థులు పాటించాల్సిన మెలకువలను తెలుసుకుందాం...**

ముందుగాఅర్హతలు,దరఖాస్తువిధానం తెలుసుకుందాం.

**అర్హత ప్రమాణాలు :**

**విద్యార్హత:**

అభ్యర్థులు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. 2024లో డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు కూడా ఈ పరీక్షకు హాజరు కావచ్చు.

**వయోపరిమితి:**

2024 ఆగస్టు 1 నాటికి కనీస వయస్సు 21 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 32 సంవత్సరాలు ఉన్న వాళ్లు అర్హులు. అయితే రిజర్వ్ కేటగిరీకి చెందిన వారికి గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఓ.సి. అభ్యర్థులకు గరిష్ఠ వయస్సు 32 సంవత్సరాలు. ఓ.బి.సి అభ్యర్థులు 35సం., ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 37 సం., వికలాంగులు 42 సంవత్సరాల వరకు ఈ పరీక్షలు రాయవచ్చు. జనరల్ అభ్యర్థులకు 6 అవకాశాలు. ఓ.బి.సి, ఈ.బి.సి., అభ్యర్థులకు 9 అవకాశాలు ఉంటాయి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు వయోపరిమితికి లోబడి ఎన్నిసార్లు అయినా పరీక్ష రాయవచ్చు.

**దరఖాస్తు విధానం**

2023నుంచీ యూపీఎస్సీ నూతనంగా ఒన్‌టైవమ్ రిజిస్ట్రేషన్‌ను ప్రవేశపెట్టింది. ఒకసారి ఓటిఆర్‌లో నమోదు చేస్తే భవిష్యత్తులో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రిలిమినరీ దరఖాస్తులోనే మెయిన్స్ ఆప్షనల్ మీడియం వివరాలు నింపాలి. తర్వాత మార్చుకోవటానికి వీలు లేదు.

**రిజిస్టర్ చేసుకోవడం ఎలా?**

సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ 2024కి అప్లై చేయాలంటే అభ్యర్థులు ముందుగా UPSC అధికారిక వెబ్‌సైట్ upsconline.nic.in ఓపెన్ చేయాలి. అక్కడ హోమ్ పేజీలో OTR ఫర్ ఎగ్జామినేషన్స్ ఆఫ్ UPSC అండ్ ఆన్‌లైన్ ఎగ్జామినేషన్' లింక్‌పై క్లిక్ చేయాలి. కొత్తగా ఓపెన్ అయిన వెబ్‌పేజీలో పార్ట్ 1 రిజిస్ట్రేషన్ ఫారం పూర్తి చేయాలి. ఫీజు చెల్లించి, అన్ని అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలి. అనంతరం పరీక్షా కేంద్రాన్ని సెలక్ట్ చేసుకొని, సూచించిన విధంగా అప్లికేషన్ ఫారం సబ్మిట్ చేయాలి. చివరిగా ఫారం సేవ్ చేసి డౌన్‌లోడ్ చేసి ప్రింట్‌అవుట్ తీసుకోవాలి.

**పరీక్షాకేంద్రాలు:**

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, తెలంగాణాలో హైదరాబాద్, వరంగల్‌లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్స్ మాత్రం హైదరాబాద్, విజయవాడలలో నిర్వహిస్తారు.

**ముఖ్యమైన తేదీలు:**

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: 5-03-2024

ప్రిలిమినరీ పరీక్ష: 26-05-2024

**సాధ్యమైనంత త్వరగా దరఖాస్తు చేయండి:**

పరీక్షా కేంద్రాలకు పరిమిత సామర్థ్యం ఉండటం, ముందు దరఖాస్తు చేసిన వారికి ముందు అనే ప్రాతిపదిక పైన యూపీఎస్సీ పరీక్షాకేంద్రాలు కేటాయిస్తుంది. కనుక వీలైనంత ముందు దరఖాస్తు చేసుకోవడం మంచిది.

**ఏఏ ఉద్యోగాలు**

సాధారణంగా సివిల్ సర్వీసులు అంటే కేవలం ఐ.ఎ.ఎస్. అనే భావన ఉంది. కానీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐ.ఎ.ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐ.పి.ఎస్) వంటి అఖిల భారత సర్వీసులతో పాటు 21 వివిధ సివిల్ సర్వీసులు ఈ పరీక్షలో ర్యాంకు ఆధారంగా భర్తీ చేస్తారు.

**1056 పోస్టులు**




ఈ సంవత్సరం నోటిఫికేషన్‌లో 1056 ఖాళీలను ప్రకటించారు. వీటిలో కూడా అత్యున్నత సర్వీసులుగా భావించే ఐఏఎస్, ఐపిఎస్ ఖాళీలు గతంలో కన్నా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. కాబట్టి అభ్యర్థులు స్థిరమైన ప్రిపరేషన్ కొనసాగిస్తే తమ కలల సర్వీసును సొంతం చేసుకోవచ్చు.

**పరీక్ష విధానం:**

సీవిల్ సర్వీసు పరీక్ష రెండు స్థాయిల్లో జరుగుతుంది.
1. ప్రిలిమినరీ పరీక్ష 2. మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూ

**ప్రిలిమినరీ పరీక్ష**

ప్రిలిమినరీ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో రెండు పేపర్లుంటాయి.మొదటిదైన జనరల్ స్టడీస్‌కు కేటాయించిన మార్కులు 200 (100 ప్రశ్నలు). రెండవది ఆప్టిట్యూడ్ టెస్టు. దీనికి 200 మార్కులను (80 ప్రశ్నలు) కేటాయించారు. అభ్యర్దులు ఆప్టిట్యూడ్ టెస్టులో 33%మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. జనరల్ స్టడీస్‌లో మార్కుల ఆధారంగా మెయిన్స్‌కు ఎంపికచేస్తారు ప్రిలిమ్స్‌లో జనరల్ స్టడీస్ (పేపర్-1)లో హిస్టరీ, జాగ్రఫీ, పాలిటీ,ఎకానమి, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌కు సంబంధించిన ప్రశ్నలుంటాయి. సీశాట్ (పేపర్-2)లో రీడింగ్ కాంప్రహెన్షన్, న్యూమరికల్ ఎబిలిటీ, డెసిషన్ మేకింగ్ అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి.

**నెగెటివ్ మార్కులు**

సివిల్స్ ప్రిలిమినరీలో నెగెటివ్ మార్కులు ఉన్నాయి. అందువల్ల ప్రశ్నలు గుర్తించేటప్పుడు జాగ్రత్త వహించాలి.

**పోటీ ఎలా ఉంటుంది?**

భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైనదే గాక కష్టమైనదిగా భావించేది సివిల్స్. దీనికి పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. సివిల్స్‌కు సుమారుగా 10 లక్షల మంది దరఖాస్తు చేస్తారు. ఐతే వీరిలో సగం మంది కూడా ప్రిలిమ్స్‌కు హాజరుకారు. దాదాపు నాలుగు, నాలుగున్నర లక్షలమంది మాత్రమే హాజరయ్యే అవకాశం ఉంది. వీరిలో కూడా సీరియస్ అభ్యర్థులు 50వేల మంది వరకు మాత్రమే ఉంటారు. ఆ సంవత్సరం ఖాళీల ఆధారంగా ప్రిలిమ్స్ నుంచీ 1:13 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ సంవత్సరం సుమారుగా 13800 మంది మెయిన్స్‌కు ఎంపిక అయ్యే అవకాశం ఉంది.

**ఏ పుస్తకాలు చదవాలి?**

జనరల్ స్టడీస్‌కు సంబంధించినంత వరకు సీనియర్ సెకండరీ స్థాయి వరకు గల సబ్జెక్టులకు సబంధించి (ముఖ్యంగా సైన్స్, జాగ్రఫీ, హిస్టరీ) సాధారణ పరిజ్ఞానం ఉండాలి. ఎన్.సి.ఇ.ఆర్.టి. ఎనిమిదో తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు గల వివిధ పుస్తకాలు చదవాలి. ఇవి వివిధ విషయాల పట్ల ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందిస్తాయి. అంతేకాక సివిల్ సర్వీస్ జి.ఎస్. పేపర్‌కు సంబంధించిన విషయ పరిజ్ఞానం అంతా వీటిలో లభ్యం అవుతుంది. వీటితో పాటు ఆ సంవత్సరం ఇయర్‌బుక్, అట్లాస్, ప్రతి రోజు పేపర్ చదవటం ఎంతో అవసరం. రెండవ పేపర్‌కు సంబంధించి ఆర్.ఎస్.అగర్వాల్ అర్థమెటిక్, రీజనింగ్ పుస్తకాలు ఉపయోగపడతాయి. బ్యాంకు పివో స్థాయి ప్రశ్నాపత్రాలతో సాధన చేయాలి.

**ఎలా చదవాలి?**

కావాల్సిన పుస్తకాలు సేకరించడంతో మనం విజయం దిశగా ఒకడగు ముందుకు వేసినట్లే. ఐతే వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలి. ఏ పుస్తకంలో ఏ విభాగం చదవాలి. ఎంతవరకు చదవాలి అన్న విషయం తెలుసుకోవాలి. గత ప్రశ్నాపత్రాలను ఒకసారి పరిశీలించడం ద్వారా ముఖ్యమైన టాపిక్స్ తెలుస్తాయి. వాటికి సంబంధించి ప్రామాణిక పుస్తకాలు లేదా స్టడీ మెటీరియల్ ఆధారంగా ప్రిపేర్ కావాలి.

**మెయిన్స్**

ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్స్‌లో మొత్తం 9 పేపర్లుంటాయి. పేపర్-1 భారతీయ భాష, పేపర్-2 ఇంగ్లీష్‌కు సంబంధించి ఉంటాయి. ఇవి కేవలం అర్హతకు ఉద్దేశించినవి మాత్రమే. జనరల్ ఎస్సే (250 మార్కులు), జనరల్ స్టడీస్ నాలుగు పేపర్లు (4x250=1000 మార్కులు), ఆప్షనల్ రెండు పేపర్లు (250+250=500 మార్కులు), ఉంటాయి. ఇవి డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటాయి. అంటే అభ్యర్థులు వ్యాస రూపంలో సమాధానాలు రాయాల్సి ఉంటుంది. తెలుగుతో పాటు భారత రాజ్యాంగం గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష రాయవచ్చు. మెయిన్స్ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ 275 మార్కులకు నిర్వహిస్తారు.

**తెలుగు మీడియం అభ్యర్థులకు సూచన**

మెయిన్స్ పరీక్ష తెలుగులో రాసే అభ్యర్థులు ప్రిలిమినరీలో మాత్రం ప్రశ్నాపత్రం ఇంగ్లీష్/హిందీలలో ఉండటం వల్ల తెలుగు పుస్తకాలతో పాటు ఆంగ్లంలో కనీసం సాంకేతిక పదాల వరకు నేర్చుకోవాలి. తెలుగు మీడియంలో రాయాలనుకునే అభ్యర్థులు ప్రామాణిక పుస్తకాల ఆధారంగా తెలుగులో నోట్సు తయారుచేసుకోవాలి.

**సివిల్స్, గ్రూప్-1 రెండూ రాయవచ్చా?**

సివిల్స్ ప్రిపేర్ అవుతున్న చాలామంది అభ్యర్థులు తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్-1కు ప్రిపేరవుతున్నారు. సివిల్స్ ప్రిలిమినరీ మే 26న నిర్వహిస్తారు. దీనికనుగుణంగా అభ్యర్థులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఈ రెండు పరీక్షల్లో తమ అభిరుచికనుగుణంగా ఒక దానిపై అధికంగా దృష్టి కేంద్రీకరించడం మంచిది.

**సూచనలు**

1. ముందుగా పరీక్ష విధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలి.
2. సిలబస్ కనుగుణంగా ప్రామాణిక పుస్తకాలు సేకరించాలి.కరెంట్ అఫైర్స్‌కు క్రమంతప్పకుండా పేపర్ (హిందు), మాగజైన్స్‌ను చదవాలి.
3. వివిధ సబ్జెక్టులను ప్రణాళికాయుతంగా ఒక టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి. వాయిదా మనస్తత్వం విడనాడాలి. ఎంతసేపు చదివామన్నది కాక ఎంత ఏకాగ్రతతో చదివాం అనేది ముఖ్యం.
4. సొంత నోట్స్‌ను తయారుచేసుకుంటే పరీక్షకు ముందు రివిజన్‌కు బాగా ఉపయోగపడుతుంది.
5. సీరియస్ అభ్యర్థుల మధ్య గ్రూప్ డిస్కషన్ వల్ల తక్కువ సమయంలో ఎక్కువ అంశాలు గ్రహించవచ్చు.
6. ప్రామాణిక మోడల్ పేపర్ల సాధాన వలన ఎంత సమయంలో మనం ఆన్సర్ చేయగలం. ఏ విభాగంలోవెనకబడి ఉన్నాం మొదలైన అంశాలు తెలుస్తాయి.
7. ప్రిలిమ్స్ ప్రిపరేషన్ సమయంలోనే మెయిన్స్‌తో అనుసంధానంచేసుకుంటూ, సమకాలీన పరిణామాలనూ అన్వయించుకుంటూ చదవాలి. ఆయా సబ్జెక్టులను డిస్క్రిప్టివ్ అప్రోచ్‌తో చదివితే మెయిన్స్‌కు కూడా ఉపయుక్తంగా ఉంటుంది.

- మొదటిసారిగా సివిల్స్‌కు హాజరయ్యే అభ్యర్థులు ప్రిలిమినరీపై దృష్టి సారించాలి. గతంలో సివిల్స్ రాసిన వారు, కనీసం ఓసారి ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైనవారు మెయిన్స్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. పరీక్షకు రెండు నెలల ముందునుంచి ప్రిలిమ్స్‌పై కూడా దృష్టి సారించాలి.



- డా॥ వి.సతీష్

రచయిత విజయవాడలో కె.ఎల్.విశ్వ విద్యాలయం ఐఏఎస్ అకాడమీ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్‌గా, పోటీ పరీక్షల శిక్షకునిగా గతంలో పనిచేశారు. ప్రజ్ఞ డెస్క్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.

## Civils (Prelims)Syllabus

### Paper-1

- Current events of National and International importance.
- History of India and Indian National Movement.
- Indian and World Geography - Physical, Social, Economic Geography of India and the World.
- Indian Polity and Governance -Constitution,Political System, Panchayati Raj, Public Policy, Rights Issues, etc.
- Economic and Social Development - Sustainable Development, Poverty, Inclusion,Demographics, Social Sector initiatives, etc.
- General issues on Environmental Ecology, Bio-diversity and Climate Change - that do not require subject specialisation.
- General Science.

### Paper-11

- Comprehension
- Interpersonal skills including communication skills;
- Logical reasoning and analytical ability
- Decision-making and problemsolving
- General mental ability
- Basic numeracy (numbers and their relations, orders of magnitude, etc.) (Class X level), Data interpretation (charts, graphs, tables, data sufficiency etc. - Class X level)

APPSC Recent Question Paper, Group-II

# GENERAL STUDIES

